# పెన్షనరీ బెనిఫిట్లలో గణనీయమైన ప్రగతి సాధించిన బిఎస్ఎన్ఎల్ఇయు

**పెన్షను తగ్గింపును కోరిన ఎన్ఎఫ్టిఇ:** 'టెలిలేబర్' ఆగస్టు 2003 సంచికలో ప్రచురించిన ప్రకారం సిఎండితో 4.8.2003న జరిగిన చర్చలలో ఎన్ఎఫ్టిఇ ఈ క్రింది విధంగా ప్రతిపాదించింది.

"అవసరమైన పక్షంలో, ఉద్యోగుల ఎమాల్యుమెంట్లు, లాభాలతో ముడిపెట్టి తీసుకోవ డానికి, మరియు పెన్షను చెల్లింపుల కోసం సిడిఏ పే స్కేలు పై కేవలం 20% పెరుగుదల మాత్రం ఇస్తే చాలనీ అంగీకరిస్తున్నాం."

ఉదా: 30.9.2000 నాటికి 5000-8000 సిడిఎ స్కేలులో ఓటిబిపి వచ్చిన సీనియర్ టిఓఏ రూ. 5600 సిడిఏ బేసిక్‌లో వున్నాడనుకుందాం. పాయింట్ టు పాయింట్ పే ఫిక్సేషన్ విధానంలో అతని బేసిక్ 1.10.2000 నాటికి రూ. 7900 అవుతుంది. ఈ రకంగా అతని జీతంలో 41% పెరుగుదల వుంది. కానీ ఎన్ఎఫ్టిఇ ప్రతిపాదన ప్రకారం అతని బేసిక్ రూ. 6720 అవుతుంది.

ఇలాంటి ప్రతిపాదనలు చేసిన ఎన్ఎఫ్టిఇ ఈరోజు ఉద్యోగుల పై మొసలి కన్నీరు కారుస్తోంది.

## ఐడిఏ పే స్కేలు పై పూర్తి పెన్షను సాధించిన బిఎస్ఎన్ఎల్ఇయు

15.3.2005 నాటి ఉత్తర్వుల ద్వారా ఐడిఏ పే స్కేలు పై, జీతంలో ఎలాంటి తగ్గింపు లేకుండా పూర్తి పెన్షనును బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సాధించింది.

## పెన్షనరీ బెనిఫిట్లలో అభివృద్ధి

ఆరవ వేతన సంఘం కేంద్ర ఉద్యోగులకు చేసిన ఈ క్రింది సవరణలను అన్నింటినీ, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వర్తించేలా ఉత్తర్వులు జారీ అయ్యేలా బిఎస్ఎన్ఎల్ఇయు సాధించింది.

- 1.1.2006 తర్వాత రిటైరైన అందరు ఉద్యోగులకు 33 సం॥ల సర్వీసుకు బదులుగా, 20 సం॥ల సర్వీసుకే పూర్తి పెన్షను చెల్లింపు.
- చివరి పది నెలల ఎమాల్యుమెంట్ల సరాసరి పై పెన్షను లెక్కింపు కాకుండా, చివరి నెల ఎమాల్యుమెంట్లు లేదా చివరి పది నెలల యావరేజి, ఏది ఎక్కువైతే దానిపై పెన్షన్ లెక్కింపు 1.1.2006 నుండి వర్తింపు.
- 1..1..2006 నుండి అమలయ్యేలా డిసిఆర్‌జి సీలింగ్ లిమిట్ 3.5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు.
- గ్రేడ్-4 ప్రమోషను రాకపోతే ఉద్యోగికి పదవీ విరమణకు 1 సం॥ ముందు ఇచ్చే ఒక ఇంక్రిమెంటు పై అన్ని పెన్షనరీ బెనిఫిట్లు చెల్లించేలా ఉత్తర్వులు జారీ.

## 1.1.2007 కంటే ముందు రిటైరైన ఉద్యోగులకు పెన్షను సవరణ

ఎన్ఎఫ్టిఇ & ఎఫ్ఎన్టిఓలు హడావుడిగా బిఎస్ఎన్ఎల్‌కు అంగీకారం తెలుపుతూ సంతకాలు చేశాయి. అయితే అప్పటి రూలు 37-ఎలో రెగ్యులర్ ఉద్యోగులకు వేతన సవరణ జరిగినపుడు, పెన్షనర్లకు పెన్షన్ సవరణ అంశం లేదు. బిఎస్ఎన్ఎల్ఇయు కృషి వల్ల ఈ అంశం కేంద్ర మంత్రిమండలి ఆమోదం కోసం పంపబడింది.

## బిఎస్ఎన్ఎల్‌లో నియమింపబడిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్

బిఎస్ఎన్ఎల్‌లో నియమించబడిన ఉద్యోగులకు గవర్నమెంటు పెన్షను వర్తించదు. ఈ అంశాన్ని బిఎస్ఎన్ఎల్ఇయు చేపట్టింది. ఇపిఎఫ్ ద్వారా వారికి పెన్షను బెనిఫిట్ వుందని మేనేజ్‌మెంటు పేర్కొంది. ఇపిఎఫ్ స్కీమ్ ఆప్షను ఇవ్వని వారికి బిఎస్ఎన్ఎల్ పెన్షను స్కీము ప్రవేశపెడతామని మేనేజ్‌మెంటు పేర్కొంది. 24.5.2010 నుండి గ్రాట్యుటీ సీలింగ్ లిమిట్ 10 లక్షలకు డైరెక్టు రిక్రూట్స్‌కి పెంచబడింది.

పెన్షనరీ ప్రయోజనాలు సాధించిన బిఎస్ఎల్ఇయుని సీరియల్ నెం. 8 వద్ద

**సెల్ ఫోన్** గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.

ఇట్లు

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

**ఎన్నికల తేది 1-2-2011** **ఎన్నికల గుర్తు - సెల్ ఫోన్**

**8** **BSNL Employees Union (BSNLEU)**

